మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

### రహదారుల విస్తరణ పనులను

# వేగవంతం చేయాలి

**వనపరి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి జనవరి 02 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో రహదారుల విస్తరణ పెండింగ్ పనులపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి రెవెన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పానగల్ రోడ్డు, హైదరాబాద్ రోడ్డు, సహా మిగతా పెండింగ్ రహదారుల విస్తరణకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో రమేష్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ సీతారామస్వామి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నరాజమూర్ హుండీ లెక్కింపు



చిన్నరాజమూర్‌లో హుండి లెక్కింపు

**దేవరకద్ర,జనవరి 2 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి హుండీ లెక్కింపును గురువారం లెక్కించారు. ఈ సందర్భంగా జాతర అనంతరం నిర్వహించిన ఈ హుండీ లెక్కింపులో దేవస్థానానికి రూ. 7లక్షల67వేల44ల ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవాదాశాఖ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, ఈఓ కవిత, చేర్మెన్ రాఘవేంద్రచారిలతో పాటు ఎస్‌బిఐ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## నేడు మక్తల్‌కు మంత్రి జూపల్లి రాక

**మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యుల ప్రమాణ స్వీకారం**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, జనవరి 2 ప్రభాతవార్త:** మక్తల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ లో నూతన మార్కెట్ కమిటీ భవనంలో నేడు మార్కెట్ కమిటీ చైర్మెన్ గవినోల్ల రాధలక్ష్మారెడ్డి, వైస్ చైర్మెన్ గణేష్ కుమార్, సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రానున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఎట్టకేలకు చైర్మన్ పదవికి తెరదింపి నేడు ప్రమాణస్వీకారానికి నాంది పలకనున్నారు. గత కొన్నేళ్లు గా ఖాళీగా ఉన్న ఈ పదవులకు నేడు కొత్త పాలకవర్గంతో నూతన సంవత్సరములో నూతన సంవత్సరం కొత్త భవనంలోకి నూతన కార్యవర్గం అడగుపెట్టబోతుంది. కార్యక్రమంలో భాగంగా ముంపు గ్రామాలైనటువంటి అంకెన్ పల్లి అనుగొండ భూత్పూర్ వంటి గ్రామాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బికేఆర్ ఫౌండేషన్ అధినేత గవినోళ్ల బాలకృష్ణారెడ్డి గవినోళ్ల గోపాల్ రెడ్డి మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు రవికుమార్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# న్యూ ఇయర్ కిక్..



**పాత సంవత్సరం పోతుందని బాధలో కొంత.. మరో కొత్త ఏడాది వస్తుందని జోష్‌లో మరింత మందు బాబులు తెగ తాగేశారు. ఒక్క డిసెంబరు నెలలోనే సర్కారుకు ఎక్సైజ్ శాఖ రూ.258కోట్ల ఆదాయం తెచ్చిపెట్టిందంటే ఏ మేరకు తాగేశామో ఇట్టే చెప్పవచ్చు. కేవలం డిసెంబర్ 31న ఆ ఒక్క రోజే సుమారు రూ.10కోట్లకు పైగా లిక్కర్ విక్రయాలు జరిగాయంటే ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. కొత్త ఏడాది ఆబ్కారీ శాఖ సర్కారు కాసులు కురిపించిందని చెప్పవచ్చు.**

- మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 2, ప్రభాతవార్త

| డిసెంబర్ 2024లో మద్యం లిఫ్టింగ్ వివరాలు | | విలువ 258.43 ( రూ.కోట్లు) |
|---|---|---|
| ఐఎంఎల్ 267985 | బీర్లు 345686 | |

- లిక్కర్ సేల్స్ @ రూ.258కోట్లు
- డిసెంబర్ నెలలో పెరిగిన విక్రయాలు
- కొత్త సంవత్సరం జోష్‌లో తెగ తాగేశారు..
- ఉమ్మడి జిల్లాలో 230వైన్ షాపులు

న్యూ ఇయర్ జోష్ మందుప్రియుల్లో మరింత పెంచిందని చెప్పవచ్చు. డిసెంబర్ నెలలో ఐఎంఎల్ 267985 (లిక్కర్ కాటన్లు), బీర్లు 345686 (కాటన్లు) విక్రయాలు జరుపగా సర్కారుకు రూ. 258.43 రూ.కోట్లు ఆదాయం సమకూరింది. ఇదిలా ఉండగా ఎక్సైజ్ శాఖలో మాముళ్ల పర్వం కొనసాగుతున్నది. అన్ని నిబంధనలు ఉన్నా..లేకున్నా ఒక్కో వైన్ షాపు నుంచి నెల నెలా రూ. 20వేల పైగా వసూలు చేయడం గమనార్హం. మండలాల్లో సిండికేట్ అయి ఎమ్మార్పీ ధర కంటే అధికంగా అమ్మితే ఒక్కో మద్యం దుకాణం నుంచి రూ. 60వేల వరకు చెల్లించాల్సిందే. అయితే ఎమ్మార్పీ అమ్మినా ఎందుకు మాముళ్ల చెల్లించాలంటే నిబంధనల పేరుతో ఎక్కడ ఇబ్బంది పెడుతారో అని భయపడి ప్రతి నెలా ముట్టజెప్పడం ఆనవాయితీ. ఇదంతా ఎక్సైజ్ జిల్లా ఉన్నతాధికారులకు, ఈఎస్, డీసీకి తెలియదా అంటే..అన్నీ తెలిసే మాముళ్ల పర్వం కొనసాగుతున్నది. ఎవరి లెక్క వారికి ముట్టజెబుతారు. ఎక్సైజ్ శాఖకు ఒక్కో షాపు నుంచి స్టేషన్, సర్కిల్ వారీగా మాముళ్ల అందుతున్నట్లు సమాచారం.

### బెల్టు షాపుల్లో 24గంటల మద్యం..

ఎక్సైజ్, పోలీస శాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో బెల్టు షాపుల నిర్వా హకులు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. అధిక ధరలకు, వేలాపాలా లేకుండా మద్యం విక్రయిస్తున్నారు. దీంతో పల్లెలు మద్యం మత్తులో తూగుతున్నాయి. గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ దుకాణాలు నడుస్తున్నప్పటికీ అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ షాపుల్లో దొరకని మద్యం బెల్టు షాపుల్లో దొరుకుతుందంటే ఆశ్చర్య పోవడానికి వీలులేదు. ప్రణాళిక ప్రకారమే అధిక సేల్స్ ఉన్న కొన్ని రకాల బ్రాండ్లు కేవలం బెల్టు దుకాణాల్లో మాత్రమే దొరుకుతాయి. అలా కొన్ని ప్రాంతాల్లో సిండికేట్ అయి విక్రయాలు జరుపుతూ మందుబాబుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు. ఉమ్మడి పాలమూరులో నాలుగు డివిజన్లు ఉండగా మొత్తం 230వైన్స్ షాపులు ఉన్నాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట కలిపి 90, నాగర్‌కర్నూల్‌లో 67, వనపర్తిలో 37, జోగుళాంబ గద్వాలలో 36 వైన్ షాపులు ఉన్నాయి.

## రెజ్లింగ్ స్టేట్ లెవెల్‌లో శశింద్ర



**వీపనగండ్ల జనవరి 02 ప్రభాతవార్త :** 2024 తెలంగాణ స్టేట్ లెవెల్ కాంపిటీషన్లో వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన మధుగని శశింద్ర రిజిలింగ్లో మూడవ ప్రైస్ గెలుచుకోవడం జరిగిందని ఉస్మానియా యూనివర్సిటీ డిగ్రీ లెక్చరర్స్ తెలిపారు. హనుమకొండ లో జరిగిన సీఎం కప్ తెలంగాణ స్టేట్ లెవల్లో ఈ విద్యార్థి పాల్గొనడం జరిగిందని వారు తెలిపారు. సిసింద్రా వీపనగండ్ల మండల కేంద్రంలోకి చెందిన మధుగని రాముని కుమారుడుగా తెలిపారు. అయితే ఇతను స్టేట్ కేవలం జరుగుతున్న అనేక క్రీడలలో పాల్గొనడం జరిగిందని వాటిలో మొదటి రెండవ ప్రైజులు కూడా గెలుచుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఇతను ప్రస్తుతం యూనివర్సిటీలో డిగ్రీ మొదటి సంవత్సరం పూర్తి చేసినట్లు అతని కుటుంబీకులు తెలిపారు. ఇతను ఈ క్రీడల్లో గెలుపు సాధించడం వల్ల వీపనగండ్ల మండల కేంద్రమైన గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## శభాష్ కేతన్..

**డబుల్ సెంచరీ చేసినా కేతన్‌ను అభినందించిన మాజీ మంత్రులు హరీష్ రావు, లక్ష్మారెడ్డి**



కేతన్‌ను అభినందిస్తున్న మాజీ మంత్రులు హరీష్ రావు, లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, జనవరి 2 ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన అండర్14 క్రికెట్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన కేతన్ ను మాజీ మంత్రులు అభినందించారు. డబుల్ సెంచరీ సాధించి అద్భుత ప్రదర్శన కనబరిచిన జడ్చర్ల మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ కుమారుడు కేతన్ ను మాజీ మంత్రులు హరీశ్ రావు,లక్ష్మారెడ్డి అభినందించారు. సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్ కేతన్‌తో కలిసి మాజీ మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. కేతన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ముంపు గ్రామాల సమస్య పరిష్కరించేందుకు కృషి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్, జనవరి 2 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం లోని భూత్పూర్, సంగం బండ జలాశయాల నిర్మాణంతో సర్వం కోల్పోయిన ముంపు గ్రామాల్లోని బాధితులకు పునరావాసం కల్పించడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం మక్తల్ మండలంలోని భూత్పూరు గ్రామాన్ని సందర్శించి, ముంపు బాధితుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుంటారన్నారు. భూత్పూరు, నేరడగం గ్రామాలను ముంపు గ్రామాలుగా గుర్తించినప్పటికీ గత ప్రభుత్వం వారికి ఎలాంటి భరోసా కల్పించలేదన్నారు. ఈ విషయమై తమ ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అలాగే శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక నెహ్రూ గంజ్ లో మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ గవినోళ్ల రాధా లక్ష్మారెడ్డి, కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో మంత్రి పాల్గొంటారని, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు జి. బాలకృష్ణ రెడ్డి, జి. లక్ష్మారెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, రవికుమార్, శివరాంరెడ్డి, గుంతలి రవి, వాకిటి భాస్కర్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.. మక్తల్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. మక్తల్ పట్టణానికి చెందిన వరలక్ష్మి, ఆశ బి, రాజారెడ్డి, గౌసియా బేగం, నీలమ్మతో పాటు తిరుమలాపూర్ కు చెందిన కృష్ణమూర్తి, చందాపూర్‌కు చెందిన ఆంజనేయులు, గోకరప్పలకు చెక్కులను పంపిణీ చేశారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

### విద్యా నిధికి ప్రతి నెలా

# లక్ష విరాళం..

**నా జీతంలో నుంచి అందజేస్తా..**

- ప్రతి ఒక్కరూ తమ పూర్తి సహకారం అందించాలి
- విద్యారంగంలో మహబూబ్‌నగర్‌ను నెంబర్ 1గా చేస్తా..
- మీడియా సమావేశంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం




**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్‌ను విద్యారంగంలో నెంబర్ వన్ గా నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన సంవత్సరంలో మహబూబ్‌నగర్ విద్యానిధి పేరుతో కొత్త పథకానికి శ్రీకారం చెప్పినట్లు తెలిపారు. ఈ నిధికి ముందుగా తన వంతుగా తన జీవితంలో నుంచి ప్రతినెల లక్ష రూపాయలు విరాళంగా అందించనున్నట్లు ప్రకటించారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సాయం చేయాలని సూచించారు. ఈ నిధి లావాదేవీలకు సంబంధించి పూర్తి స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవక తవకలకు చోటు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇకమీదట తనను కలవడానికి వచ్చిన వారు శాలువాలు బొకేలతో రావద్దని, అవే డబ్బులను విద్యానిధికి విరాళంగా అందించాలని కోరారు. రంగారెడ్డి హైదరాబాద్‌తో పోలిస్తే మహబూబ్‌నగర్ విద్యా, ఉపాధిలో చాలా వెనుకబడి ఉందని అత్యుత్తమ స్థానం సాధించేవరకు తను విశ్రమించబోనని పేర్కొన్నారు. తన వంతుగా నెలకు లక్ష రూపాయలు అందించడంతో పన్నెండు నెలలకు రూ. 12 లక్షల చొప్పున తన పదవీకాలం నాలుగేళ్లు ఉన్నందున రూ. 48 లక్షలు పూర్తిస్థాయిలో అందించనున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ కంటెంట్‌తో పుస్తకాలు అందించడం జరిగిందని దీంతో 23 ఉత్తీర్ణత శాతం పెరిగిందని వెల్లడించారు. మహబూబ్‌నగర్ విద్యానిధి ఖాతా నెంబర్ 43676342718, ఐఎఫ్ఎస్‌సీ నెంబరు : ఎస్‌బిఐఎన్0021101, ఎస్‌బిఐ కలెక్టరేట్ కాంప్లెక్స్ బ్రాంచిలో జమ చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ,చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ది విజయభాస్కర్, గ్రంథాల సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, నాయకులు సిరాజ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత ప్రజాపాలనే లక్ష్యం

**ప్రజలకు స్వేచ్ఛాయుత సుపరిపాలన అందించాలి**

**సమన్వయంతో 2025 సంవత్సరంలో ప్రజలకు మరింతగా మెరుగైన సేవ చేద్దాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి 2 ప్రభాతవార్త:** అవినీతి రహిత ప్రజాపాలన ప్రజలకు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమమని, అందుకు అనుగుణంగా జిల్లా అధికారులు సైతం ప్రజలకు సేవ చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం లోకి స్వేచ్ఛగా, సంతోషంగా అడుగు పెట్టబోతున్నామన్నారు. మాది అధికారుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. సంవత్సర క్రితం డిసెంబర్ 7న ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని ఆయన చెప్పారు. మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇప్పుడిప్పుడే అధికారులకు అర్థం అవుతుందన్నారు. మేము పాలకులం కాదు సేవకులం అని ఆయన పునరుద్ఘాటించారు. అక్కడక్కడా కొందరిలో ఆలసత్వం ఉందని, తమ దృష్టికి వచ్చిన చిన్న చిన్న పనులను సైతం పెండింగ్‌లో పెట్టవద్దని తమ దృష్టికి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. గతంలో తెలిసో తెలియక చేసిన తప్పిదాలను, అలసత్వాన్ని వదిలి, ప్రజా ప్రభుత్వం ప్రజలకోసం పడుతున్న ఆరాటాన్ని అధికారులు అర్థం చేసుకొని సమన్వయంతో కలిసి పనిచేసి మహబూబ్‌నగర్ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు మరింత చేరువగా, సమర్థవంతంగా, మెరుగైన సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే అధికారులకు సహకరించండి

**వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెల్లడి**



పెన్నంచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ సంచిత గంగ్వార్

**ఆత్మకూరు జనవరి 02 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి లబ్ధిదారుల సర్వే కార్యక్రమానికి అధికారులు వస్తున్నందున ప్రతి ఒక్కరు అధికారులకు సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం రోజు ఆత్మకూరు మండలంలోని పండించర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వేను అడిషనల్ కలెక్టర్ ప్రారంభించి ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వే మూలంగానే ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని తద్వారా ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించి సరైన సమాచారాన్ని అందజేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందులేని నిరుపేదలకు 100 నిండు నిర్మించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయనుందని తద్వారా ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా అరిసెలు కలెక్టర్ సూచించారు. అడిషనల్ కలెక్టర్ వెంబడి ఆత్మకూరు ఎంపీడీఓ శ్రీ రామ్ రెడ్డి తాసిశీల్దార్ చాంద్ పాషా తదితరులతో పాటుగా పలువురు అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి

**గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీ, ఎమ్మెల్యే

– మిగతా4లో..

## మధ్యాహ్న భోజనం పరిశీలించిన తహసీల్దార్

**మద్దూర్, జనవరి 2 ప్రభాతవార్త :** మద్దూర్ మండల పరిధిలోని రేణివట్ల గ్రామంలో గురువారం రోజు మద్దూర్ తహసిల్దార్ మహేష్ గౌడ్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం విద్యార్థులను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టింది. విద్యార్థులకు మంచి భోజనం అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న తహసీల్దార్

## రైతు పక్షపాతి ప్రధాని నరేంద్రమోడీ

**బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు**

**నారాయణపేట టౌన్, జనవరి 2 ప్రభాతవార్త :** రైతు జీవితాలను పండుగ చేసేందుకు ప్రధాని నరేంద్రమోడీ రైతు పక్షపాతిగా నిలిచారని బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య అన్నారు. గురువారం పట్టణంలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో కేబినెట్ సమావేశం రైతుకు అండగా తీసుకున్న నిర్ణయాలు హర్షించదగ్గ విషయం అన్నారు. అన్నదాతకు అండగా డిఎ పి సబ్సిడీని పొడిగిస్తూ 50 కిలోల డిఎపి బస్తా రూ.1350 కే ఇవ్వడం రైతులకు శుభవార్త అన్నారు. రెండు పంటలకు భీమా పథకం పొడిగింపు, రైతు సంక్షేమం కోసం 3వేల850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీకి కేంద్ర మంత్రి వర్గం ఆమోదించడం హర్షణీయం అన్నారు. పసల్ భీమా యోజనతో పాటు వాతావరణ ఆధారిత పంటల భీమా ప్రకటించిందని అన్నారు. 824.77 కోట్ల కార్పస్ ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడం ప్రధాని నరేంద్రమోడీకి కేంద్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న ఆసక్తికి నిదర్శనం అన్నారు.కానీ కొందరు రైతుల పేరున కేంద్ర ప్రభుత్వం పై బురద జల్లెందుకు కృత్రిమ ఉద్యమం చేపట్టడం విడ్డూరమని విమర్శించారు. రైతులకు గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్నదని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ రమేష్, జిల్లా నాయకుడు పాండు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించండి...

**జిల్లా రవాణాధికారి, కృష్ణారెడ్డి**

**గద్వాల, జనవరి 2 ప్రభాతవార్త :** ట్రాఫిక్ నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలు నివారించాలని జిల్లా ఇంచార్జి రోడ్డు రవాణా శాఖాధికారి కృష్ణారెడ్డి ప్రజలను సూచనలు చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాహోత్సవాలు ప్రారంభం కార్యక్రమం జిల్లా కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల ఒకటి నుండి 31 వరకు నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాలు జరుగుతాయన్నారు. వాహనాలు నడిపే వారు ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలన్నారు. మైనర్ బాలురు, బాలికలు వాహనాలు నడుపరాదన్నారు. అతి వెగంగా వాహనాలు నడుపరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ రాములు, జూనియర్ అసిస్టెంట్ లు రుక్మేందర్,మొయిజ్ అహమ్మద్, పోలీస్ సిబ్బంది కే. గోవర్ధన్, హోమ్‌గార్డ్‌లు ఋషి, గోవిందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిటిఓ కృష్ణారెడ్డి, ఎంవీఐ రాములు

## వెదజల్లే పద్ధతిలో రైతులకు అవగాహన సదస్సు

**ఖిల్లాఘణపురం జనవరి 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సోనిపూర్ గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి మల్లయ్య ఆధ్వర్యంలో వరి పంటను వెదజల్లే పద్ధతిపై రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటను వెదజల్లే పద్ధతి ద్వారా పండించడం ద్వారా అధిక దిగుబడులతో పాటు వరి నాటు కలుపు కు అయ్యే ఖర్చులు భారీగా తగ్గుతాయని సమయం కూడా తగ్గిపోతుందని, రైతులందరూ ఈ పద్ధతిని అవలంబించాలని వరి విత్తనాలను 12 గంటలు నీటిలో నానబెట్టి కరగట చేసుకొని వెదజల్లుకోవచ్చు అన్నారు . రైతులందరూ వెదజల్లే పద్ధతి ద్వారా వరి పంటలు పండించాలని సూచించారు. ఏఈఓ సునీల్ ,రైతులు రవీందర్ రెడ్డి ,బాల్ రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

## గోదాదేవి పూల మాల కైంకర్య సేవలో మున్సిపల్ కౌన్సిలర్ దంపతులు

**వనపర్తి టౌన్ జనవరి 2 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా 33వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దంపతులు ఉంగ్లం అలేఖ్య తిరుమల్ గోదాదేవి పూలమాల కైంకర్య సేవలో పాల్గొన్నారు. గురువారం స్వామి వారికి పల్లకి సేవ ఆలయ అర్చకులతో తిరుప్పావై పాశురాలు వేదమంత్రాలతో పుష్పా అర్చన హారతులు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శ్రీ అయ్యలూరి రంగనాథచార్యుల సమక్షంలో గోదాదేవి వ్రత మహోత్సవాలు విశేషంగా నిర్వహిస్తూ భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారని తిరుమల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సీఎం కప్‌లో ప్రతిభ చాటిన గద్వాల జిల్లా క్రీడాకారులు

**గద్వాల,జనవరి2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 3వ బహుమతి సాదించిన క్రీడాకారులను జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకట రాములు అభినందించారు. సీఎం కప్ గత మూడురోజుల నుండి హాకీం పేట్ స్పోర్ట్ స్కూల్ గ్రౌండ్‌లో జరిగినఫుట్బాల్ మ్యాచ్‌లో గద్వాల జిల్లా 3వ ప్లేస్ రావడం జరిగిందన్నారు.సీఎంకప్‌లో మొత్తం 33 జిల్లాలు పాల్గొనడం జరిగిందన్నారు. అందులో 3వ బహుమతి సాధించి చక్కటి క్రీడను ప్రదర్శించిన టీం సభ్యులకు ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండల వెంకట రాములు సెక్రెటరీ, విజయ్ కుమార్ ట్రెజరర్ త్యాగరాజు ,ప్యాట్రన్ నరసింహ రాజు ,సీనియర్ క్రీడాకారులు ఇండిక శివ, జగన్, అభినందించారు. 3వ బహుమతి రావడానికి గోల్ సాధించిన క్రీడాకారులకు సీఐ నరసింహ రాజు ఫుట్బాల్ కిట్టు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు రాజారెడ్డి, స్వామి, చిన్న, సతీష్, కమ్మ సత్తి, పరుష తదితరులు ఉన్నారు.


క్రీడాకారులను అభినందిస్తున్న అధ్యక్షుడు వెంకట్ రాములు

## శబరిమలై తరలి వెళ్లిన అయ్యప్ప భక్తులు

**మూసాపేట, జనవరి 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సంకల్ప సిద్ధి హరిహర అయ్యప్ప క్షేత్రంలో మాల ధరించిన అయ్యప్ప స్వాములు గురువారం ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుస్వాములు నల్ల తిరుపతయ్యగౌడ్, కొంగరి శ్రీనివాసులు, ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు ఆలయంలో ఇరుముళ్ళు కట్టుకొని శబరిమలై బయల్దేరి వెళ్లారు. 41 రోజులపాటు కఠోర నియమ నిబంధనలు పాటించి అయ్యప్ప ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఇరుముడులు కట్టుకొని శబరిమలకు తెలియడం జరిగింది. కార్యక్రమం లో గురు స్వాములు సాయిరెడ్డి, రాములు, విశ్వేశ్, రాజు గౌడ్ చందర్, జగన్ సంకల్ప సిద్ధి అయ్యప్ప సేవాసమితి సభ్యులు బోయరాజు, కొండయ్య, గట్టు నరేష్, మహిళా భక్తులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి సెంటర్లో న్యూట్రిషన్ డే కార్యక్రమం

**వనపర్తి టౌన్ జనవరి 2 ప్రభాతవార్త :** గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, పిల్లలు (0–5 సంవత్సరాలు), యుక్తవయస్సులో ఉన్న బాలికలపై దృష్టి సారించే కమ్యూనిటీ భాగస్వామ్య కార్యక్రమం గురువారం వనపర్తి పట్టణంలోని పీర్లగుట్ట 1వ అంగన్వాడి సెంటర్లో జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మమ్మ మాట్లాడుతూ స్త్రీ గర్భవతిగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన ఆహారం, ఆకుకూరలలో ఉన్న పోషకాహారాలు గురించి గర్భిణీలకు బాలింతలకు వివరించారు. బాలింతలు ఆరు నెలల వరకు పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని తల్లిపాల ప్రాముఖ్యత ఆవశ్యకత గురించి తెలిపారు. ఆరు నెలలు దాటిన పాపకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మమ్మ, సూపర్వైజర్ భారతి, అంగన్వాడి టీచర్ రామ చంద్రమ్మ, ఆయా ఉమ బాయ్, ఆశ వర్కర్ పారిజాత, గర్భవతులు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.


అన్న ప్రాసన చేస్తున్న జిల్లా సంక్షేమ అధికారిణి

## సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో న్యూ ఇయర్ వేడుకలు

**గద్వాల,జనవరి 2 ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు నూతన సంవత్సరం వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి కొత్త ఉత్సాహంతో అన్ని శాఖల అధికారులు పని చేయాలన్నారు. గత ఏడాది తనకు జిల్లాలో పూర్తి చేసిన తొలి సంవత్సరంగా చాలా విలువైన అనుభవాలను అందించిందని తెలిపారు. గత ఏడాది ప్రారంభ స్థాయి నుండి నేర్చుకోవడం జరిగిందని, ఇప్పుడు మరో సంవత్సరం కోసం ప్రణాళికతో, కట్టుదిట్టమైన లక్ష్యాలతో పనిచేస్తామన్నారు. 2024లో వెనుకబడ్డ అంశాలను దృష్టిలో ఉంచుకొని, ఈ ఏడాదికి సమగ్ర ప్రణాళికలతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఒక ఫైల్ కేవలం పత్రం కాదని,అది ఒక జీవితమని ప్రతి ఫైల్ వెనుక ఉన్న భావాలు, అవసరాలు గుర్తించి, నిబంధనలతో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా, ప్రతి అధికారి తన పాత్రను జవాబుదారీతనంతో విధులను నిర్వర్తించాలని అన్నారు. సృజనాత్మక ఆలోచనలతో, టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించి, వేగంగా,నాణ్యతతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న సేవలు దైవ కార్యమని, అధికారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదలతో పని చేయాలన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అధికారులలో కలసి కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగా రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు,ఎ.ఓ. వీర భద్రప్ప, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్ సంతోష్


పాల్గొన్న జిల్లా అధికారులు సిబ్బంది

## ఆంగ్ల భాష నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి ఎంపికైన గిరిజన విద్యార్థులు

**వనపర్తి ప్రతినిధి జనవరి 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే గిరిజన విద్యార్థులకు ఆంగ్ల భాష నైపుణ్య శిక్షణ అవకాశాన్ని కల్పించడం గొప్ప వరమని ఐడి కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వనపర్తికి చెందిన ఇద్దరు విద్యార్థులు దేవసోత్ వీరన్న నాయక్ (బిఎ), ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్), మూడవత్ ధాని (బీకాం), (ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల) విద్యార్థులు హైదారాబాద్ లో జరిగే ఆంగ్ల భాష నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి ఎంపికైనారు. హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్లభాష బోధన సెంటర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించే ఆంగ్ల భాష నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని ఐడి కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈనెల 3 న ప్రారంభమై ఫిబ్రవరి 2 వరకు నెల రోజులపాటు ఉచిత వసతి కల్పిస్తూ ఆంగ్లభాష మెలకువలను విద్యార్థులకు నేర్పిస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే గిరిజన విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించడం గొప్ప వరమన్నారు. ఆంగ్ల విభాగాధిపతి దాంసింగ్ మాట్లాడుతూ ఏ చిన్నపాటి ఉద్యోగం చేయాలన్న ఆంగ్ల భాష యొక్క ప్రాధాన్యత ఎక్కువ ఉంటుందని, ఇది ఒక ఎంప్లాయిమెంట్ లాంగ్వేజ్ అని కొనియాడారు. తదనంతరం విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్, ఆంగ్ల విభాగాధిపతి దాంసింగ్, ఇతర టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ రఘు నందన్

## వెంకన్న ఆలయంలో మార్మోగిన హరి నామస్మరణ

**భక్తి పారవశ్యంతో తరించిన భక్తులు**

**బిజినపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ ఆనందగిరి లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం గురువారం గోవింద నామ స్మరణతో మారుమోగింది.శ్రీ ఆనందగిరి లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణం కనులారా చూసేందుకు పెద్ద సంఖ్య లో భక్తులు హాజరయ్యారు. గోవింద నామస్మరణతో ఆనందగిరి కొండ మారుమోగింది. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేద పండితులు కార్తీక్ మంత్రోఛ్ఛారణ మధ్య స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యావచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, మధుపర్కం, కన్యా దానం, మాంగల్యధారణం, మాలమార్పిడి, తలంబ్రాలు వారనమాయురం, ఆశీర్వాదం, తీర్థప్రసాదాలగోష్టి, వేదమంత్రోచ్చరణాల మధ్య, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల మధ్య ప్రత్యేకంగా నిర్వహించారు. మహాహారతితో కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీవారి కళ్యాణంలో భక్తులు పారవశ్యంతో తరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుధాపరిమళ బాలరాజ్ గౌడ్, చటమోని దశరథం, పద్మ, గోపాల్‌రెడ్డి, గణేష్‌గౌడ్, హరికిషన్, రవీందర్, జ్యోతి, సునీత, ఆలయ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ,వెంకన్న , కావలి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.


కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

## ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న వారిపై చర్య తీసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన ప్రజా సంఘాలు**

**గద్వాల, జనవరి 2 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వానికి సంబంధించిన స్థలమును మాజీ మున్సిపల్ చైర్మన్ ఆక్రమించి సమీపంలోని పాత బాయిని మూసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నాడనీ అతనిపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు గురువారం మున్సిపల్ కమిషనర్ కు,జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గద్వాల రాజులకు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించి నాది అంటే ఎలా అవుతుందనీ, జిల్లా కలెక్టర్‌కి, మున్సిపల్ కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. మున్సిపల్ కమిషనరర్ కి కూడా తెలిసిన అక్రమ కట్టడాలు నిర్మాణం అపడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వానికి సంబంధించిన స్థలాన్ని పురాతన బావి మూసిన గోడను తొలగించాలన్నారు. ఆ స్థలాన్ని క్రీడా రంగ స్థలంలో కలపాలని, అధికారులు తక్షణమే స్పందించగలరని వారు డిమాండ్ చేశారు. గద్వాల పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎన్నో స్థలాలు ఇలా కబ్జా చేసి నాది అని ఎలా చెప్తాడనీ, రాజకీయ నాయకులు కూడా వారికే ఎందుకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఇండోర్ స్టేడియంలో గతంలో మేము ఇక్కడ క్రికెట్ ఆడి ఈ బాయిలో స్నానం చేసే వాళ్ళము అన్నారు. ఇండోర్ స్టేడియానికి సంబంధించిన స్థలాన్ని ఆక్రమించి, అడ్డు అదుపు లేని పనులు చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్ పై చర్యలు తీసుకోవాలనీ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్, పౌరహకుల సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు ఎండి. సుభాన్, పాలమూరు అధ్యయన వేదిక గద్వాల జిల్లా కన్వీనర్ డాక్టర్ ఇక్బాల్ బాషా, న్యాయవాది వెంకటేశ్వర్లు, సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్య క్షుడు మోహన్ రావు, తెలంగాణ విద్యార్థి వేదిక నాయకులు నాగన్న, క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న ప్రభాకర్, మోహన్ రావు

## మున్సిపల్ కార్యాలయం ఎదుట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ధర్నా

**అమరచింత జనవరి 2 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో గురువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని మార్క్స్ భవనం నుండి ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసిన అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి, కే రాజన్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు సిరాజు సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని అమరచింత మున్సిపల్ కేంద్రంలో హరులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్న ఇప్పటివరకు పెండింగ్లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారని ఆయన అన్నారు. అలాగే మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ప్రభుత్వం చెబుతున్న ఆధార్ కార్డు రేషన్ కార్డు పేర్లు తప్పులు ఉండడం వల్ల లబ్ధిదారులకు గ్యాస్ బిల్లులు రావడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి న్యాయం చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు ఇచ్చిన దరఖాస్తుల సమస్యలను పరిష్కరించుకుంటే సిపిఎంఎల్ మాసులైన ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ రత్నం ,కురుమన్న ,సామెల్ ,గణేష్ ,లబ్ధిదారులు పాల్గొన్నారు.


అమరచింత మున్సిపల్ కార్యాలయం ఎదుట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా

## నేడు వ్యవసాయ మార్కెట్‌యార్డు పాలకవర్గం ప్రమాణస్వీకారం

**హాజరుకానున్న పర్యాటకశాఖమంత్రి,ఎమ్మెల్యే**

**దేవరకద్ర,జనవరి 2 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డు పాలకవర్గం శుక్రవారం ప్రమాణస్వీకారం చేయనుంది.గత పాలకవర్గం గడువు ముగియడంతో కొత్త పాలకవర్గం కొలువుదీరనుంది.చైర్మెన్‌తో పాటు 17మంది పాలకవర్గ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. స్థానిక శ్రీనివాసఫంక్షన్‌హాల్‌లో సాయంత్రం 3గంటలకు జరుగు ఈ ప్రమాణస్వీరాకోత్సవం కార్యక్రమానికి ఎక్సైజ్‌శాఖ,పర్యాటకశాఖ మంత్రి జూపల్లికృష్ణారావు,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నట్లు మార్కెట్‌యార్డు కార్యదర్శి తెలిపారు.

**మార్కెట్‌యార్డు చైర్మెన్‌గా కతలప్ప..**

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మెన్‌గా చిన్నచింతకుంట మండలం కురుముర్తి గ్రామానికి చెందిన యం.కతలప్ప ప్రమాణస్వీకారం చేయనున్నారు.అలాగే ఉపాధ్యక్షుడుగా దేవరకద్ర మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన ఎస్.హన్మంత్‌రెడ్డి,సభ్యులుగా రాజుందర్‌రెడ్డి,చిన్నఊషన్న,కుర్వశ్రీనివాసులు,మొగిలన్న,బక్కరాములు,లక్ష్మారెడ్డి,కె.తిరుపతిరెడ్డి,గోపి రామస్వామి,ఇస్లావత్ రాములమ్మ,సద్దాం హుస్సేన్,పి.శ్రీనివాసులు,జి.గోపాల్,చిన్నచింతకుంట మండల ప్రాథమిక సహకారసంఘం అధ్యక్షుడు,దేవరకద్ర మండల వ్యవసాయ సహాయసంచాలకులు,దేవరకద్ర మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేకఅధికారి ప్రమాణస్వీకారం చేయనున్నారు.



దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డు కార్యాలయం

## బిఆర్ఎస్ అగ్రనేతలను కలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల



**చిన్నచింతకుంట, జనవరి 2 ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం హైదరాబాదులోని భారత రాష్ట్ర సమితి అగ్రనేతలైన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్సీ కవితలను వేరువేరుగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంటా మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి, మండల బిఆర్ఎస్‌నాయకులు సిరిగిరి కురుమూర్తి,రియాజ్ ,రాజేష్ వజ్రం ,హనుమంతు, మహేందర్ తదితరులు ఉన్నారు.

## కొత్తపల్లి కాంగ్రెస్‌లో ముగ్గురు నాయకులను తొలగింపు

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి**

**మద్దూర్, జనవరి 2 ప్రభాతవార్త :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని కొత్తపల్లి మండలానికి చెందిన ముగ్గురు కాంగ్రెస్ నాయకులను కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలుపుతూ సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన వివరించారు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు తెలియరావడంతో వారిపై రామకృష్ణారెడ్డి, గొల్లగడ్డ కృష్ణయ్య, మధుసూదన్‌రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ మరొక పార్టీ వారితోనే సత్సంబంధాలు కుదుర్చుకున్నందువలన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

## రిపబ్లిక్ డే పరేడ్‌కు చెన్వార్ విద్యార్థిని

**మద్దూర్, జనవరి 2 ప్రభాతవార్త :** ఢిల్లీ లోజనవరి 26న జరిగే రిపబ్లిక్ డే వేడుకల పరేడు తెలంగాణ నుంచి నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం చెన్వార్ గ్రామ విద్యార్థిని కళ్యాణి ఎంపికైనట్లు నారాయణగూడ బాబు జగ్జీవన్ రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశా ప్రిన్సిపల్ డా.యం.విజయ్ కుమార్ తెలిపినట్లు కళ్యాణి తల్లిదండ్రులు గురువారం ఒక ప్రకటనలో చెప్పారు. సికింద్రాబాద్లో నిర్వహించిన క్యాంపులో విద్యార్థిని ప్రతిభ కనబరిచి పరేడ్‌కు ఎంపిక కావడం సంతోషకరమన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను కలిసిన జమ్మిచెడు కాంగ్రెస్ పార్టీ నాయకులు



**గద్వాల, జనవరి 2 ప్రభాతవార్త :** నూతన సంవత్సర సందర్భంగా హైదరాబాదు నగరంలోని ఎస్సీ కార్పొరేషన చైర్మన్ ప్రీతంని గద్వాల పట్టణం జమ్మిచేడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మిచేడు ఆనంద్, సురేష్, నాగరాజు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రేపు మక్తల్‌లో జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు

**మక్తల్, జనవరి 2 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలోని మినీ స్టేడియంలో రేపు(శనివారం) జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. 14ఏళ్లలోపు, 17 ఏళ్లలోపు విభాగంలో బాలబాలికలకు 10 కిలోమీటర్ల మేర వేరువేరుగా నిర్వహించే ఈ పోటీలలో ప్రతిభను కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారిని ఈనెల6నుండి 8వరకు హైదరాబాద్ నగర శివారులోని కీసరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు పంపడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల బాలబాలికలు మరిన్ని వివరాల కొరకు సెల్ నెంబర్ : 7702713139 లో సంప్రదించాలని కోరారు.

## పిఆర్టియు ఉపాధ్యాయ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంఈఓ, ఉపాధ్యాయులు

**ఇటిక్యాల, జనవరి 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చాగాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గురువారం తెలంగాణ పి ఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం టీచర్స్ యూనియన్ 2025 సంవత్సర క్యాలెండర్‌ను ఇటిక్యాల మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్, ఇటిక్యాల మండల పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తవిటి నాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ కాలేజీనీ మూసివేయాలి



మాట్లాడుతున్న బిఎస్పి పార్టీ నాయకులు

**ఇటిక్యాల, జనవరి 2 ప్రభాతవార్త:** హైదరాబాద్ సమీపంలోని మేడ్చల్‌లో ఉన్న సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలను మూసి వేయాలని బిఎస్పీ అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని వావిలాల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడారు. కళాశాలలో బాలికల హాస్టల్ బాత్ రూములలో వీడియోలు తీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ ఘటనలో యాజమాన్యం కూడా కారకులే కాబట్టి యాజమాన్యంపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కళాశాల అనుమతులను రద్దు చేసేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఆడపిల్లలకు రక్షణ లేని కళాశాలలకు యూనివర్సిటీ హోదాలు ఎందుకు అని ప్రశ్నించారు. వీడియోలు తీసిన ఘటనపై టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని కూడా విచారణ చేయాలని వెంటిలేటర్ నుండి వీడియోలు తీస్తున్నారని విద్యార్థులు చెప్పినప్పటికి చులకన చేసి అసభ్యకరంగా మాట్లాడిన వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు భరోసా కల్పించాల్సిన కళాశాలలలో ఇలాంటి ఘటనలు జరగడం భాధాకరమని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యం ఘటనకు పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకేపోగు భాస్కర్, లక్ష్మన్న, దుబ్బన్న, నాగరాజు తదితరులు ఉన్నారు.

## టీఎస్‌యుటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు

**మహబూబ్‌నగర్, జనవరి2 ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) నూతన సంవత్సర కాలమానిని (క్యాలెండర్) స్థానిక ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉందని, జిల్లాలో విద్యాభివృద్ధికి అందరూ కలిసి కృషి చేద్దామని అన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే రవికుమార్, ఎన్. వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని, యుటిఎఫ్ సభ్యుడు ఉన్న ప్రతి బడి ఆదర్శ బడిగా తీర్చిదిద్దాలని, ప్రభుత్వ బడిలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి కోరారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కేరవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్, సీనియర్ నాయకుడు ఎన్ కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు పి ఉమాదేవి, జిల్లా కోశాధికారి బి భాస్కర్, జిల్లా కార్యదర్శులు హేమంత్, అజయ్, సుదర్శన్, అర్చన, ఖాదరయ్య లతోపాటు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**దేవరకద్ర, జనవరి2 ప్రభాతవార్త :** జిల్లాలో పేరె ఎన్నిక గన్న దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థానంలో పుష్యశుద్ధ తదియ సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూల విగ్రహాన్ని రకరకాల పూలు, ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రాఘవేంద్ర చారి, ఈవో కవిత, మేనేజర్ ప్రసాద్ లతో పాటు పూజారులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెడిసిన్ స్టూడెంట్‌కి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్ జనవరి2 ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుకుని యం.బి.బి.యస్‌లో సీటు సాధించి ఈ విద్యా సంవత్సరం మెడిసిన్ చదువుతున్న వనపర్తికి చెందిన కృతికకు స్థానిక హరిజనవాడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సూర చంద్ర శేఖర్ గురువారం ఆర్థిక సాయం అందజేశారు. కృతిక తండ్రి ఆంజనేయులు ఆటో డ్రైవర్ ఉంటూ కూతురు బాగా చదువుకోవాలని ప్రోత్సహించాడు. పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలలో, ఇంటర్మీడియట్ ఒక ప్రైవేట్ కళాశాలలో చదివిన కృతిక స్వశక్తితో కష్టపడి చదివి కరీంనగర్ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. ఈ విషయాన్ని సూర చంద్ర శేఖర్ వాట్సాప్ గ్రూప్ లలో తన మిత్రులకు తెలియజేయగా నార్వే దేశంలో ఉంటున్న ఆయన మిత్రుడు బాల వర్ధన్ రెడ్డి స్పందించి 20వేల రూపాయల ఆర్థిక సహాయం కృతిక కు పంపారు. ఈ మధ్య సెలవులపై ఇంటికి వచ్చిన కృతికకు గురువారం తమ పాఠశాల విద్యార్థుల మధ్య ఆ డబ్బును కృతికకు అందజేసి కృతిక పట్టుదల, కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు మద్దిలేటి, శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు గణేష్ కుమార్, సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీనివాసరావు, హరిప్రసాద్, కవి జనజ్వాల, గంధం నాగరాజు, బైరోజు చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు రవి కుమార్, చిన్నయ్య, అరవింద్, విజయ భాస్కర్, రుక్మద్దీన్, వరలక్ష్మి, రంగ నాయకమ్మ తదితరులు పాల్గొని అభినందించారు.

## దేవబండను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి



**అయిజ జనవరి2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏ క్లాస్ పురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆమ్లెట్ విలేజ్‌గా ఉన్న దేవ బండ గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గురువారం మండల మాజీ సింగల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు గ్రామస్తులతో కలిసి జిల్లా కలెక్టర్ బిఎంసంతోష్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయగా మండలంలో దేవబండ గ్రామం మాత్రం మిగిలిఉందని కలెక్టర్‌కు తెలిపారు. గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఉండాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలు సైతం ఉన్నాయని వాటిని 22 స్థానాలకు పెంచాలని కోరారు. అంతకుముందు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిన్న రాముడు, అడ్వకేట్ వెంకటేష్ ,మాజీ ఉప సర్పంచ్ జయన్న, దేవబండ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**మక్తల్ టౌన్, జనవరి2 ప్రభాతవార్త:** పిఆర్‌టియు 2025 సంవత్సరం కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం గురువారం మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి చేతుల మీదుగా క్యాంప్ ఆఫీస్‌లో ఆవిష్కరణ చేయబడింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలలో సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయులుఅందిస్తున్న సేవలుఅమూల్యమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.జనార్ధన్ రెడ్డి, పల్లె వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు తిరుపతిలతో పాటు మక్తల్, మాగనూర్, కృష్ణ, ఉట్కూర్, నర్వ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండల కార్యవర్గ సభ్యులు మహిళా సంఘ బాధ్యులు, సీనియర్ సంఘ భాద్యులు, ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మాట్లాడుతున్న డీఎస్పీ ఎన్. లింగయ్య

**నారాయణపేట టౌన్, జనవరి 2 ప్రభాతవార్త:** బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డీఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. 2025 జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించబడుతున్న ఆపరేషన్ స్మైల్11కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి డిపార్ట్మెంట్ వారిగా నిర్వహించే విధుల గురించి తీసుకోవలసిన చర్యల గురించి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమం ద్వారా తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, బాల కార్మికులుగా పని చేస్తున్న చిన్నారుల సమస్యలను పరిష్కరించడం, అక్రమ రవాణాకు గురైన చిన్నారులను రక్షించడం, వారికి పునరావాసం కల్పించి చట్టపరమైన హక్కులు, రక్షణ అందించడం జరుగుతుందన్నారు. నారాయణపేట జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని అందుకు కట్టుబడి పని చేయాలని తెలిపారు. పిల్లల హక్కులను కాపాడేందుకు పోలీసు విభాగం మరియు ఇతర విభాగాలు కలిసి బృందాలుగా ఏర్పడి బస్ స్టాండ్లు, ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, హోటళ్ళు ఇతర ప్రదేశాలను సందర్శించి బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గల్లంతైన మరియు బాల కార్మికులుగా బాధపడుతున్న పిల్లలను రక్షించడం సమాజ పునాదులను బలోపేతం చేయడంలో కీలకమైన చర్యఅని, "పిల్లల భవిష్యత్తును రక్షించడం ద్వారా సమాజంలో ఒకశక్తివంతమైన మార్పును తీసుకురావచ్చు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల హక్కులను కాపాడుతూ, వారి భవిష్యత్తు మెరుగ్గా తీర్చిదిద్దే దిశగా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు మురళీ, సునిత, డీఈవో గోవింద రాజులు, సిడబ్ల్యుసి మెంబర్ యాదయ్య, డీసీపీఓ తిరుపతయ్య, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ నరసింహ, మెడికల్ డిపార్ట్మెంట్ నరసింహ రావు, లేబర్ డిపార్ట్మెంట్ తిలక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలను తప్పక పాటించాలి

### -ఈ నెల 31వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు: కల్వకుర్తి సీఐ నాగార్జున



రోడ్డు భద్రత మాసోత్సవాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 2 ప్రభాతవార్త:** రోడ్డు నిబంధనలను పక్కాగా పాటించాలని కల్వకుర్తి సీఐ నాగార్జున పేర్కొన్నారు. ప్రమాదాల నివారించాలంటే రోడ్డు భద్రత నియమాల పట్ల వాహనచోదకులకు అవగాహన ఉండాలని సిఐ నాగార్జున పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో, రోడ్డు రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమానికి సిఐ నాగార్జున ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, ఎంబిఐ అనూప్‌రెడ్డిలు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన లేక చాలా వరకు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వారుపేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే ప్రమాదాల భారిన పడే అవకాశం ఉందని వారి సందర్భంగా డ్రైవర్‌ను హెచ్చరించారు. ఈ నెల ఒకటి నుంచి నెల రోజుల పాటు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా యువత మితిమీరిన వేగంతో ప్రయాణం చేసి ప్రమాదాలకు గురవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 18 ఏళ్లు నిండిన వారు విధిగా డ్రైవింగ్ లైసెన్సులను పొందాలనివారు సూచించారు. కార్యక్రమంలో ఆర్టిఓ సిబ్బంది, రాణా ప్రకాష్ పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## అమరుల ఆశయాలను సాధించాలి

### ◆ సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు



**వనపర్తి టౌన్ జనవరి 2 ప్రభాతవార్త:** ప్రజల కోసం పోరాడిన అమరుల ఆశయాలను సాధించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు, నేతలు పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వర్ధన్, వనపర్తి సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి డి చంద్రయ్య వర్ధంతినినిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్య దర్శి కె విజయ రాములు, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, రమేష్, శ్రీరామ్, గోపాలకృష్ణ, శ్రీహరి, రవీందర్, పృథ్వినాదం మాట్లాడారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో ఎన్నో కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించారనీ, ఫలితంగా కార్మికులకు అనుకూలంగా పలు చట్టాలు వచ్చా యన్నారు. 1957 మహారాష్ట్ర నాగపూర్ నుంచి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారనీ, పేద ప్రజల్లో ఆయనకున్న పట్టుకు ఆ గెలుపు నిదర్శనమని అన్నారు. ప్రజా పోరాటాల్లో 20 సార్లు అరెస్ట్ అయ్యారని, 4 ఏళ్లు జైలు జీవితం గడిపారన్నారు. చనిపోయిన రోజు ఆయన ఐదుజతల దుస్తులు, బూట్లు, కొన్ని పుస్తకాలు మాత్రమే ఆస్తిగా లభించాయని, నిరాడంబరతకు ఆయన నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. జనవరి1, 2016 న ఆయన మరణించారన్నారు. జీవిత చరమాంకం వరకు ఎర్రజెండా పట్టి ప్రజల కోసం పనిచేశారని, ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి కార్యకర్త కొనసాగించాలన్నారు. డి చంద్రయ్య వనపర్తి డివిజన్ కార్యదర్శిగా, సిపిఐ వనపర్తి జిల్లా తొలి కార్యదర్శిగా పనిచేశారన్నారు. తాపీ మేస్త్రీగా జీవితాన్ని ప్రారంభించి జిల్లా కార్యదర్శిగా ఎదిగారన్నారు. వనపర్తి లో ప్రజా పోరాటాలకు కేరాఫ్ అడ్రస్‌గా చంద్రయ్య నిలిచారన్నారు. పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు భూముల కోసం పోరాడారన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం నిర్మాణం ఆయన కృషివల్లే జరిగిందన్నారు. జిల్లా పార్టీ ఆయన పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన పని చేయటమే మనం అర్పించే నిజమైన నివాళి కాగలదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, జె. చంద్రయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటియూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ఉపాధ్యక్షుడు శ్రీరామ్, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, ఏఐవైఎఫ్ నేత లక్ష్మినారాయణ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, సిపిఐ సీనియర్ నాయకులు చిన్న కురుమన్న, పృధ్వీ నాదం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటగిరి వెంకన్న కళ్యాణం



కళ్యాణంలో పాల్గొన్న భక్తులు

**కొత్తకోట జనవరి2 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణ సమీపంలో వెంకటగిరి క్షేత్రం నందు వెలిసిన శ్రీ భూలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభోగంగా జరిగింది. పూజలు అనంతరం అమ్మవారికి మంత్రోచ్చరణల మధ్య మేళ తాళాలతో స్వామివారి కళ్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా కొత్తకోట పట్టణ ప్రాంతానికి చెందిన భక్తులు వెంకటగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొని కొత్తకోట ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శోభయమానంగా అలంకరించి కళ్యాణ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో జిలకర బెల్లంతదితర పూజలుఅనంతరం అమ్మవారికి మంగళసూత్ర ధారణ జరిపించారు. స్వామి వారి జన్మ నక్షత్రం శ్రావణ నక్షత్రం రోజున వెంకటే శ్వర స్వామి ఉత్సవమూర్తి విగ్రహాలను ఆలయం అర్చకులు పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి కళ్యాణ మండపంలో అర్చకుల వేద మంత్రా లతో కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సింగరా ఆచార్యులు, కిట్టు స్వామి, అమిత్ స్వాములు స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. ఆలయ గర్భగుడి నుండి ఉత్సవ మూర్తి విగ్రహాలని కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చి కళ్యాణం నిర్వహించిన తర్వాత పల్లకిలో కూర్చో బెట్టి పూజలు చేసి వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి భక్తులు పల్లకి సేవతో గోవింద నామస్మరణల మధ్య భుజాలపై పల్లకిని మోస్తు ఆలయంచుట్టూ భక్తులు పెద్దసంఖ్యలో ప్రదక్షణాలు చేస్తూ పల్లకి సేవలు వైభవంగా నిర్వహించారు. కళ్యాణో త్సవాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో గొల్లబాబు, వేముల శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బలిజేపల్లి శ్రీనివాసులు శెట్టి, ధన్వాడ వెంకటేష్, గాయత్రి శేఖర్, గంగు బాల్ రెడ్డి, కోట్ల జగన్, ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, పాలెం రాంబాబురెడ్డి, సంబరి భాస్కర్, బాలయ్య రాజు, బలిజేపల్లి జ్యోతి, ఇంద్ర దేవి, అనిత, భీమా సునీత తదితరులు కుటుంబలు కళ్యాణంలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ◆ బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**వనపర్తి టౌన్ జనవరి 2 ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలనీ, అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ పిలుపునిచ్చారు. వనపర్తిజిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో గురువారం మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన నూతన మండల అధ్యక్ష ఎన్నికపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ వనపర్తి రూరల్ మండలం బిజెపి సభ్యత్వ నమోదు, క్రియాశీల సభ్యత్వ నమోదులో జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. బూత్ కమిటీ లు, మండల జిల్లా, రాష్ట్ర నాయకుల సమన్వయంతో ముందుకు వెళ్లారని ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు. గ్రామాలలో అమలు చేస్తున్న బిజెపి సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించి జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ వార్డు మెంబర్ సింగిల్ విండో ఎన్నికలలో అధికార పార్టీకి దిమ్మ తిరిగేలా బిజెపి జెండా ఎగురవేయాలని తెలిపారు. గత పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోడీకి మద్దతుగా నిలిచిన 63వేల మంది ఓటర్లను మరొక్క మారు స్థానిక ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్నాథ్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.పురుషోత్తంరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు వనపర్తి మండల పరిశీలకులు జిల్లా కార్యదర్శి బోయెల్లరాము, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు ,మండల అధ్యక్షులు ఎస్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు,సుదర్శన్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్ ,రాజేందర్ ,కుమారి ,అంజి ,వెంకటేష్ నాయక్ ,చిన్నయ్య యాదవ్, సత్యనారాయణరావు, బూత్ కమిటీ అధ్యక్షులు సోమన్న, అంజి, తిరుమలేష్ ,నాగరాజు ,రామకృష్ణ ,కరుణాకర్ కుమార్, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎంపిని కలిసిన బిజెపి నాయకులు



**నారాయణపేట టౌన్, జనవరి 2 ప్రభాతవార్త :** నారాయణపేట మండలంలో నెలకొన్న వివిధ సమస్యలనుపరిష్కరించాలని గురువారం పార్లమెంటు సభ్యురాలు ఎంపి.డికె.అరుణను కలిసి బిజెపి నాయకులు విన్నవించారు. ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కెంచె శ్రీనివాసులు, మండల బిజెపి అధ్యక్షుడు సాయిబన్న, మాజీ సర్పంచ్ రామకృష్ణ కలిసి ఎంపి డి కే.అరుణను శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో రోడ్లు, డ్రైనేజీలు బిసి భవనం నిర్మించాలని ఎంపీకివిన్నవించారు. అందుకుఎంపి డీకే అరుణ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల శాంతియుత ర్యాలీ

**నారాయణపేట టౌన్, జనవరి 2 ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నారాయణపేట జిల్లా కేంద్రంలో చేపట్టిన సమ్మె గురువారంతో 22వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం జాక్ అధ్యక్షులు ఎల్లాగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత ర్యాలీలు చేపట్టారని ప్రభుత్వం ఇప్పటికైనా మా బాధలను గుర్తించి మమ్మల్ని విద్యాశాఖలో విలీనం చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించి మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, సి ఐ టి యూ జిల్లా అధ్యక్షులు బలరాం, టి ఎస్ యూ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు శివరాములు, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామిలు తమ సంఘీభావాన్ని ప్రకటించి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులతో బాటు తదితరులు ఉన్నారు.

## నేడు డోకూర్‌కు ఎమ్మెల్యే రాక

**దేవరకద్ర, జనవరి 2 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం డోకూర్‌లో శుక్రవారంజరిగే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి హాజరవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిల్ రెడ్డి తెలిపారు. ఉదయం10 గంటలకు గ్రామంలో జరుగు ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంబిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాభిమానులు అధిక సంఖ్యల హాజరు కావాలని అంజిల్ రెడ్డి కోరారు.

## విధుల పట్ల అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవు

**ధన్వాడ, జనవరి 2 ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎవ్వరైన సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి సౌభాగ్యలక్ష్మీ అన్నారు. గురువారం ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా అనుపత్రిలో ఓపి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యం ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని కోరారు. అందరు కూడా సమయపాలన పాటించాలన్నారు. ఆరోగ్య కేంద్రంలోని స్టోర్ రూమ్ లు, వార్డ్ రూమ్లు కేంద్రను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అనుష, సాయి సింధుజ అశోక్, కతలప్ప, క్రిష్ణ నరేష్ పాల్గొన్నారు.

## రెండు ఇసుక టిప్పర్ల పట్టివేత

**ఇటిక్యాల, జనవరి 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో బుధవారం అర్ధరాత్రి సమయంలో ఇటిక్యాల పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అదే సమయంలో జాతీయ రహదారిపై ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను టిప్పర్ల ద్వారా కర్నూలు నుండి గద్వాలకు వెళ్తుండగా ఇసుక టిప్పర్లను పోలీసులు పట్టుకొని విచారించగా అనుమతులు లేకపోవడంతో వాటిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో పోలీస్ కానిస్టేబుల్ శీను ఫిర్యాదు మేరకు రెండు ఇసుక టిప్పర్ల డ్రైవర్లు బిక్కం సురేష్, షేక్ గోకారి భాష కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలి

**దేవరకద్ర, జనవరి 2 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అన్ని మండలాల శాఖలు త్వరగా నూతన బూత్ కమిటీలను ఏర్పాటు చేసి బూత్ అధ్యక్షులను నియమించాలని ఆ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి సూచించారు. ప్రతి బూత్ కమిటీలో 12 మంది నాయకులతో బూత్ కమిటీ మరియు 20 మంది సీనియర్ నాయకులతో మండల కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీంతో పాటు ప్రతి బూత్ కమిటీలో 50 సభ్యత్వాలు చేయించాలన్నారు. 50 సభ్యత్వాలలో 2 క్రియాశీలక సభ్యత్వాలు ఉంటేనే బూత్ కమిటీ ఏర్పడుతుందన్నారు. ఈ విషయాన్ని పార్టీ నాయకులు గ్రహించాలన్నారు. బూత్ కమిటీని 2రోజుల్లో పూర్తి చేస్తేనే మండల కమిటీ పూర్తి చేయడానికి వీలుంటుందన్నారు. ఈనెల 5వరకు ఈ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కొండ ప్రశాంత్‌రెడ్డి సూచించారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**లింగాల, జనవరి 2 ప్రభాతవార్త:** అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తహసిల్దార్ పాండు గురువారం తెలిపారు. లింగాల మండలానికి 32 కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరు అయినట్లు, ఈ చెక్కులను శనివారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి చెక్కులను తీసుకోవాలని కోరారు.

### గద్వాల ప్రధాన తపాలా కార్యాలయంలో

## ఆధార్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**గద్వాల జనవరి 2 ప్రభాతవార్త:** జనవరి నుంచి గద్వాల ప్రధాన తపాలా కార్యాలయం లో ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, తపాల శాఖ సహాయ పర్యవేక్షకులు సైదానాయక్ తెలిపారు. ఇందుకుగాను గురువారం నాడు ఆధార్ ప్రత్యేక శిబిరం యొక్క కరపత్రాలు, గోడ పత్రిక జారీ చేయడం జరిగిందన్నారు . ఈ ప్రత్యేక ఆధార్ శిబిరం కేంద్రంలో ఆధార్ డెమోగ్రాఫిక్ అప్డేట్ క్రింద పేరు, చిరునామా, పుట్టిన తేదీ, లింగము, చరవాణి నెంబర్, అడ్రస్ మార్పిడి, ఈ మెయిల్, బయోమెట్రిక్ అప్డేట్ క్రింద ఫోటో మార్పిడి, చేతి వేలిముద్రలు తీసుకోవడం ఐరిస్ స్కాన్, నూతన ఆధార్ కార్డు చేయబడును అని తెలిపారు. ఐదు సంవత్సరాలవయసు లోపు పిల్లలకు ఉచితంగా నూతన ఆధార్ కార్డు తీయబడును. కావున ఈ సదవకాశాన్ని గద్వాల్ పట్టణ, పరిసరాల ప్రాంత ప్రజలకు వినియోగించుకోగలరని గద్వాల తపాల శాఖ సహాయ పర్యవేక్షకులు సైదా నాయక్ వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆధార్ ప్రత్యేక శిబిరం కరపత్ర జారీ కొరకు, కళావతి పోస్ట్మాస్టర్, బసంత్ రెడ్డి డి.పి.యం, రాజశేఖర్ పి.ఏ, ప్రశాంత్ పి.ఏ, క్రాంతి కుమార్ రెడ్డి పి.ఎ, శ్రీనివాస్ రెడ్డి బట్వాడ సిబ్బంది, ఆధార్ ఆపరేటర్ గద్వాల్ గంగాధర్, సుధాకర్, రామన్న, మేల్ ఓవర్సీస్ గద్వాల్ ప్రధాన తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్, జనవరి 2, ప్రభాతవార్త:** దేవరకద్ర అసెంబ్లీ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్)ను నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో స్వయంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 2 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శ్రీవారి ప్రసాదాన్ని అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి గురువారం హైదరాబాద్ ముఖ్యమంత్రి చాంబర్లో సీఎం రేవంత్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యే ప్రత్యేకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వనపర్తి నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేలా సహకారం అందించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



**చెరువుల బలోపేతానికి నిధుల మంజూరు:** నియోజక వర్గంలోని పెద్దమందడి మండలంలో మూడు చెరువులకు 2 కోట్ల 43 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దమందడి పెద్దచెరువుకు 1 కోటి 12 లక్షలు,పెద్దమందడి మండలం దొడగుంటపల్లి చెరువుకు 76 లక్షలు,పెద్దమందడి మండలం వెల్టూరు చెరువుకు 66.50 లక్షలు మంజూరు చేస్తూ జిఓలను జారీ చేశారని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చెరువులను పటిష్ట పరచడంతో ఆయా గ్రామాలకు సంబంధించిన దాదాపు 1500 నుంచి 2000 ఎకరాలకు నిరాటంకంగా సాగునీరు అందించవచ్చునని ఆయన తెలిపారు.అన్నదాతల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. నిధులు మంజూరు చేసినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## భక్తితోనే ముక్తి లభిస్తుంది : ఎమ్మెల్యే

**వెల్దండ, జనవరి2 ప్రభాతవార్త:** భక్తి ద్వారానే ముక్తి లభిస్తుందని, ప్రతి ఒక్కరు దైవ చింతన అలవార్చుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాముల యొక్క ఆశీర్వాదం పొందారు. అన్నవితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం భక్తి పూజలు నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక భావన పెంపొందుతుందని, దేవాలయ అభివృద్ధికి పది లక్షల రూపాయలుప్రకటించారు. అయ్య ప్ప స్వాములు 41రోజులపాటు దీక్ష తీసుకొని స్వామి కృపకు పాత్రులు అయ్యారనిఅన్నారు. శబరి మలైకి అయ్యప్ప స్వాములుబయలుదేరారు. ఈ కార్యక్రమంలో పిసిబి మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, తహసిల్దార్ కార్తీక్ కుమార్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లాఅధ్యక్షులు బచ్చురామకృష్ణ, నాయకులు పర్వత్‌రెడ్డి, సంజీవ్ యాదవ్,జక్కుల చిన్న జంగయ్య యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి,శేఖర్, కృష్ణ, పుల్లయ్య, శ్రీనివాస్‌యాదవ్,రాజుయాదవ్, ఎర్రశీను, నారాయణ,అలీ, శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.



## 104 ఉద్యోగుల బకాయి జీతాలు ఇవ్వాలని వినతి

**నారాయణపేట టౌన్, జనవరి 2 ప్రభాతవార్త :** ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ విభాగం కమిషనర్ ఆర్ వి.కర్ణన్ ఐఏఎస్ కు గురువారం సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు భూపాల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు ఆర్ వి కర్ణన్ ఐఏఎస్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ 104 ఉద్యోగుల బకాయి జీతాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేయడం జరిగింది అన్నారు. స్పందించిన ఐఏఎస్ ఆర్.వి. కర్ణన్ రెండు రోజుల్లో వేతనాలు రిలీజ్ చేస్తామని చెప్పినట్లు భూపాల్ తెలియజేశారు.

## ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం చైర్మన్‌గా బీసు నరసింహారెడ్డి

**దేవరకద్ర, జనవరి2 ప్రభాతవార్త:** దేవరకద్ర పట్టణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం చైర్మన్‌గా స్థానికుడైన బీసు నరసింహారెడ్డిని నియమించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అలాగే దేవస్థానం కమిటీ సభ్యులుగా రాఘవేందర్, జెట్రం లక్ష్మమ్మ, వడ్ల వెంకటయ్య, ఏసు, పూజారి నాగరాజులను నియమించారు. మీరు కూడా ప్రమాణస్వీకారం చేయనున్నారు.ఈ సందర్భంగా చైర్మెన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనను చైర్మన్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి వారు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

## పీఆర్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ

**ధన్వాడ, జనవరి 2 ప్రభాతవార్త:** ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం క్యాలండర్‌ను ఆవిష్కరించారు.ఎంఈఓ గాయత్రి, పీఆర్టీయు ఉపాధ్యాయులు క్యాలండర్న నూతన సంవత్సరంలో అందరు సంతోషంగా ఉంటు విధులు నిర్వహణలోను అలసత్వం వహించొద్దని ఎంఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సాగర్, పీఆర్టీయు తులసమ్మ, సురేఖ, లీలబాయి, స్వప్న పాల్గొన్నారు.

## రక్తం ఇచ్చి ప్రాణదాతగా నిలిచిన పేట కానిస్టేబుల్

**నారాయణపేట టౌన్, జనవరి 2 ప్రభాతవార్త :** గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన కానిస్టేబుల్ నారాయణపేట జిల్లా ఆస్పత్రిలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం దొరె పల్లి గ్రామానికి చెందిన గర్భిణి అంజమ్మ డెలివరీ కోసమని నారాయణపేట జిల్లా ఆసుపత్రికి వచ్చింది. మహిళకు బి పాజిటివ్ బ్లడ్ అవసరం ఉండడంతో నారాయణపేట వైద్యులు రక్తంలేక గర్భిణీ స్త్రీని పాలమూరు కానీ హైదరాబాద్ కానీ వెళ్ళమని అక్కడి వైద్యులు చెప్పగా కుటుంబీకులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. నారాయణపేట పిఎస్ లో పనిచేస్తున్న దామరగిద్ద గ్రామానికి చెందిన ఓ కానిస్టేబుల్ శివకుమార్ఈ విషయంతెలియడంతో మాతృ మూర్తిపడుతున్న ఇబ్బందిని చూడలేక నేనున్నానం టూ గర్భిణీ స్త్రీకి అవసరమైన రక్తాన్ని దానం ప్రాణదాతగా నిలిచారు. రక్తదానం చేసిన కానిస్టేబుల్ శివకుమార్‌కు గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాఠశాలకు మైక్ సెట్, స్కూల్ బ్యాగులు వితరణ

**పెబ్బేరు జనవరి 2 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల కిష్టారెడ్డిపేట విద్యార్థులకు స్కూల్ బ్యాగులు దాతలు కొండా లక్ష్మీకాంతరెడ్డి సహకారంతో, మైక్ సిస్టమ్ యాంప్లి ఫైర్, స్పీకర్ బాక్స్, మోత్ పీస్ వితరణ దాతలు కంచుపాటి లక్ష్మీనారాయణ సహకారంతో కార్యక్రమంలో మాట్లాడుతున్న పెబ్బేరు మండల విద్యాధికారి జయరాములు పాఠశాలలోని 95 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం అలాగే పాఠశాలకు సౌండ్ సిస్టమ్ వితరణ నిజంగా అభినందించాల్సినవిషయం అన్నారు. విద్యార్థులు రెగ్యులర్‌గా హాజరై చక్కగా చదువుకుని ప్రయోజకులు కావాలని కాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు మాట్లాడుతూ సహాయం చేయడం నిజంగా గొప్పకార్యం అన్నారు. పాల్గొన్న స్కూల్ చైర్ పర్సన్ బాలీశ్వరమ్మ, సామజిక కార్యకర్త ఎద్దుల గోవర్ధన్ రెడ్డి,గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి, నేష రాములు, టైలర్ వెంకటేష్, సుదర్శన్ రెడ్డి, శేరిపల్లి నరసింహ సహోపాధ్యాయులు, రవికుమార్, నాగిరెడ్డి, రజిత, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైస్ ఛాన్సలర్,రిజిస్ట్రార్‌లను కలిసిన పాలెం కళాశాల సిబ్బంది

**బిజినేపల్లి జనవరి 2 ప్రభాతవార్త:** పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం పాలమూరు వర్సిటీలో వైస్ ఛాన్సలర్ ,రిజిస్ట్రార్ లను గురువారం కలిశారు. కళాశాల (అటానమస్) ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాములు అధ్యాపక బృందంతో కలిసి పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎన్ శ్రీనివాస్ , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి చెన్నప్ప లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. రాములు కళాశాలకు ఈ విద్యా సంవత్సరం అటానమస్ హోదా లభించిందని ఉన్నతాధికారులకు వివరించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించి మూల్యాంకనం పూర్తి చేయించడం జరిగిందని త్వరలోనే పరీక్షా ఫలితాలను విడుదల చేయాల్సి ఉందని వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. పద్మజ, లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపక బృందం డా.నాగరాజు, డా. సుష్మ, శివ, వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ కవిత పాల్గొన్నారు.

## తెల్ల రక్త కణాలు అందించి ప్రాణాలను కాపాడిన యువశక్తి ఫౌండేషన్ సభ్యుడు

**కోయిలకొండ, జనవరి 2 ప్రభాతవార్త :** కోయిలకొండ మండలం అంకిళ్ల గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన జయమ్మ అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆస్పత్రిలో వైద్య చికిత్సల నిమిత్తం అడ్మిట్ కావడం జరిగింది. గురువారం జయమ్మకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు జయమ్మ కు వెంటనే తెల్ల రక్త కణాలు ఎక్కించాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు తెల్ల రక్త కణాల కోసం బ్లడ్ బ్యాంకులలో వెతికారు. ఎంత వెతికినా తెల్ల రక్త కణాలు దొరకకపోవడంతో స్థానికుల సమాచారం మేరకు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధును ఆశ్రయించడంతో ఆయన వెంటనే స్పందించి ఫౌండేషన్ కమిటీ మెంబర్ జమిస్తాపూర్ నాగరాజ్ గౌడ్ చే రెడ్ క్రాస్ లో తెల్ల రక్త కణాలు దానం చేసి జయమ్మ ప్రాణాలకు అండగా నిలిచారని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకిళ్ల మాజీ ఎంపిటిసి రఘునాథ్, షఫీ, ల్యాబ్ టెక్నీషియన్ చందు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్ల నిర్లక్ష్యం తగదు..

**- రుణమాఫీ జాబితాను సిద్ధం చేయాలి - ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**వెల్దండ, జనవరి2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతన్న సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందని, రైతును రుణ విముక్తి చేసి వారికి అన్ని రకాలుగా అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఎస్బిఐ.బ్యాంక్, సింగిల్ విండో బ్యాంకులను గురువారం ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు సందర్శించారు. రూ.2 లక్షల రుణ మాఫీ వివరాలను బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన వివరాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బ్యాంకుల నుండి రుణం పొందిన రైతులకు రుణ విముక్తి చేస్తామని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. రుణ విముక్తులను చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను రుణవిముక్తి చేస్తామని ప్రకటించి బ్యాంకులలో రూ.2 లక్షల వరకు రుణాలు పొందిన రైతులకు రుణ విముక్తి కల్పించారు.అక్కడక్కడ కొంతసాంకేతిక సమస్యతో పాటుబ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంతోరైతులకు రుణమాఫీ కాలేదని,రుణమాఫీ కానీ రైతుల జాబితానుసిద్ధం చేయాలని ఇప్పటికే బ్యాంక్‌అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడం జరిగిందని, బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం ఎక్కడ వహించకుండా త్వరగా జాబితాను సిద్ధంచేసి ప్రభుత్వానికిపంపించినట్లయితే వారందరికీ రుణమాఫీ జరుగుతుందని, ఏ రైతు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదు.ఇది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అన్నారు.

**ఎస్బిఐ బ్యాంకును ఇక్కడి నుండి మార్చడానికి వీలు లేదు: ఎంపీ మల్లు రవి**


బ్యాంక్ అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ, ఎమ్మెల్యే

మండల కేంద్రంలో ఉన్న ఎస్‌బిఐ బ్యాంకు గత 15 సంవత్సరాల నుండి ఇక్కడే నుండి ఖాతాదారులకు సేవలు అందిస్తున్నదని ఇక్కడ ఖాళీ చేసి మండలంలోని వేరే చోటికి తరలిస్తే ఉపేక్షించేది లేదనిఎంపీ మల్లు రవి అన్నారు బ్యాంకు విషయంపై ఆర్‌ఎంతో ఎంపీ మాట్లాడారు. స్థలం సరిపోవడం లేదని, బ్యాంకు మార్చాలనుకున్నప్పుడు ఇంటి ఓనర్లకు తెలియజేయాలి వారే సరిపడా స్థలంలో నూతన బిల్డింగు నిర్మించి ఇస్తారు కదా అలాంటివి ఏమి వారికి తెలియజేయకుండా అలా చేస్తే ఎలా అని ప్రశ్నించారు. ఇక్కడ నుండి తరలించకుండా చూడాలని వారికి సూచించారు.కార్యక్రమంలో పిసిబి మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, తహసిల్దార్ కార్తీక్‌కుమార్,మాజీసర్పంచ్‌యెన్నం భూపతిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, పర్వత్ రెడ్డి, సంజీవ్‌యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ కృష్ణ,శేఖర్, పుల్లయ్య,రషీద్, శ్రీనివాస్‌యాదవ్,ఎర్రశీను ముదిరాజ్, నారాయణ నాయక్ అలీతో పాటు తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి

**-ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**వెల్దండ, జనవరి 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్య అభివృద్ధి, వారి సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను గురువారం ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలుఆకస్మికంగా సందర్శించారు.పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నంతో కలిసి పాఠశాలలోని మరుగుదొడ్లు, తరగతి గదులను పరిశీలించారు.పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని వారికి తెలిపారు. విద్యార్థులను కొత్త మెను ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. కొత్త మెనూ చాలా బాగుందని విద్యార్థులు తెలిపారు. గతంలో నేను సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 5వ తరగతి నుండి ఎంబిబిఎస్ వరకు చదివనాని, అప్పుడు ఇటువంటి సౌకర్యాలు లేవని విద్యార్థులకు ఎంపీ తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి సీఎం రేవంత్‌రెడ్డి కొత్త మెనూతీసుకొచ్చారని, మెనూప్రకారమే విద్యార్థులకు అందించాలని ఎంపీ, ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులుఇష్టపడి చదివి ఉన్నత స్థాయిలోరాణించాలని,మన ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పిసిబి మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, సిఐ విష్ణువర్ధన్ రెడ్డి,తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎస్ఐ కురుమూర్తి, మాజీ సర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, పర్వత్ రెడ్డి, సంజీవ్‌యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్,శేఖర్,కేశమల్ల కృష్ణ, పుల్లయ్య,రషీద్.అల్లి, శ్రీనివాస్ యాదవ్,నారాయణనాయక్, ఎర్ర శ్రీను ముదిరాజు, పురుషోత్తం చారి, కిష్టాలు, శ్రీను, శివతో పాటు తదితరులు ఉన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

**సమిష్టి కృషితో నాగర్‌కర్నూల్ జిల్లాను ముందు వరుసలో ఉంచుదాం.. : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి2 ప్రభాతవార్త:** కొత్త సంవత్సరంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్దిదారుడికి ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను సమిష్టి కృషితో ముందు వరుసలో ఉంచుదామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నూతన 2025 సంవత్సర శుభాకాంక్షలను కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు కలెక్టరేట్ వివిధ శాఖల ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా అధికారులు చిన్న ఓబులేసు, రామ్‌లాల్, స్వరాజ్యలక్ష్మి, రాంమోహన్‌రావు, ఖాజా అప్సర్ అలీ, శ్రవణ్ కుమార్, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, సీతారాం నాయక్, ఆర్డీవోలు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, పలువురు పాత్రికేయులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసిశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి మంచి జరగాలన్నారు. యువత సన్మార్గంలో పయనిస్తూ మంచి దిశగా వెళ్లడంతో పాటు, తల్లిదండ్రులు, పిల్లల భవిష్యత్తుపై దృష్టి సారించాలన్నారు. అలాగే 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లోఉత్తమ ఫలితాలు సాధించాలని అకాంక్షించారు.జిల్లా అధికారులు అందరూ కలిసికట్టుగా పని చేసి జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాఅధికారులందరూ క్షేత్రస్థాయిలోపర్యటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. వివిధ శాఖల సిబ్బంది,కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, తాహసిల్దారులు తదితరులు కలెక్టర్‌కు కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.


జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

# ఆయకట్టు రైతులను ఆదుకుంటాం!

**● రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**చిన్నంబావి జనవరి 2 ప్రభాతవార్త:** జూరాల చివరాయకట్టు రైతులకు సాగునీరు అందించడానికి కృషి చేస్తామని రైతులెవరు అధైర్య పడద్దని, కాలువల క్రింద ఖరీఫ్ పంటను రేపటి నుంచి ఏ రైతు సాగు చేయవద్దని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం చిన్నంబాయి మండల పరిధిలోని జూరాల చివరాయకట్టు డి36 కాలువ ద్వారా చివరయకట్టు రైతులకు సాగు నీరు అందకపోవడంతో రైతుల విజ్ఞప్తి మేరకు మండల పరిధిలోని పలు గ్రామాలలో కాలువలను పరిశీలించారు. అనంతరం జూరాల అధికారులతో మాట్లాడుతూ కృష్ణ తీర గ్రామాలకు హక్కుగా దక్కాల్సిన జూరాల నీటిని అందించడానికి శతవిధాల ప్రయత్నిస్తామని సాగునీటిలో గడ్డు పరిస్థితులు ఉన్నప్పటికీ చిన్నంబావి చివరాయకట్టు రైతులకు వారబందీ ద్వారా సాగు నీటిని అందించి పంటలను కాపాడుతామని అన్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వమని, ఇప్పటికే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ పూర్తి చేశామని ఆయన అన్నారు. మరి కొద్ది రోజుల్లో రైతుభరోసా నిధులు సైతం విడుదల చేస్తామని ఆయన అన్నారు. చిన్నమారు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా సాగునీరు అందించడానికి మరో రెండు రోజుల్లో సమీక్షిస్తానని ఆయన అన్నారు. మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో పెద్దనట్టు భూములు 116 ఎకరాలను ప్రభుత్వము లేదా ప్రైవేటు సంస్థల ద్వారా కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణానికిఉపయోగిస్తామని అట్టి సంస్థల ద్వారా వచ్చిన నిధులను గ్రామ ప్రజలకు చెందే విధంగా చూస్తామని ఆయన అన్నారు. వెల్టూరు గ్రామ పరిధిలో జూరాల చివరాయకట్టు కాలువలు లైనింగ్ ల కోసం ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సమక్షంలో అధికారులతో ఫోన్లో మాట్లాడి సాగునీటి సమస్యను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు రామచంద్ర రెడ్డి, కృష్ణ ప్రసాద్ యాదవ్, బీచ్పల్లి యాదవ్, కొత్త కళ్యాణ్ కుమార్‌రావ్,శ్రీనివాసరెడ్డి,చంద్రశేఖర్ యాదవ్, తేజరెడ్డి, నరసింహారెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.


రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి జూపల్లి

# అలివి వలపై కఠిన చర్యలు తీసుకోండి

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**చిన్నంబావి, జనవరి2 ప్రభాతవార్త:** కృష్ణా నది తీరంలో ప్రభుత్వం నిషేధించిన అలివి వలలను కొందరు జాలర్లు అక్రమంగా చేపల వేట కొనసాగిస్తూ మత్స్య సంపదను దోచుకుంటున్నారని ఇది చట్ట విరుద్ధమని దీని వెనక ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. గురువారం మండల పర్యటనకు వచ్చిన మంత్రి జూపల్లికి స్థానిక జాలర్లు వినతిపత్రం ఇవ్వడంతో మంత్రి జూపల్లి మాట్లాడుతూ నిషేధిత అలివి వలలను వాడితే కఠిన చర్యలు తీసుకోవాలని వనపర్తి సీఐ కృష్ణయ్య, ఎస్పి జగన్మోహన్ లను ఆదేశించారు. తీర ప్రాంతంలో స్థానిక జాలర్లకు అవకాశం కల్పించాలని, వారి ప్రయోజనాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఇతరప్రాంతాల జాలర్లను గుర్తించి పంపించాలని ఆదేశించారు. అలవి వలలను దొరికిన వెంటనే దహనం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.


అలివి వలల పైన పోలీసు అధికారులకు ఆదేశాలిస్తున్న మంత్రి జూపల్లి

## ఓపెన్ స్కూల్ పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 2 ప్రభాతవార్త:** తెలంగాణ ఓపెన్ స్కూల్ (టాస్)లో చదివే అభ్యర్థులకు సంబంధించిన పరీక్షల ఫీజు చెల్లింపు షెడ్యూల్‌ను ప్రకటించారని, ఈ ఓపెన్ స్కూల్‌లో టెన్త్, ఇంటర్ చదివేవారు ఏప్రిల్, మే నెలలో రాసే ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం జనవరి 9వ తేదీ నుంచి జనవరి 22వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుందని,నాగర్‌కర్నూల్ జిల్లావిద్యాశాఖఅధికారి ఏ.రమేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుము రూ.25 ఆలస్య రుసుముతో ఈనెల29 వరకు, రూ.50 ఆలస్య రుసుముతో ఫిబ్రవరి 3వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 6వతేదీ వరకుహాల్ టికెట్లను జారీ చేయనున్నట్లు డిఇఒ రమేష్ కుమార్‌ఒక ప్రకటనలో తెలిపారు.మరిన్ని వివరాలకై జిల్లా ఓపెన్ స్కూల్‌కోఆర్డినేటర్ శివకుమార్‌ను సంప్రదించాలని కోరారు.

## రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థుల ప్రదర్శన

**పెబ్బేరు జనవరి 2 ప్రభాతవార్త :** పెబ్బేర్ లో మోటార్ వాహనాల తనిఖీ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా గురువారం రోజు మోడల్ స్కూల్ విద్యార్థులచే ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీటు బెల్టు కంపల్సరీ ధరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సమావేశంలో పాల్గొన్న వాహనదారులకు విద్యార్థులు తయారు చేసిన చిత్రపటాలచే అవగాహన కల్పించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు తగుజాగ్రత్తలు పాటించాలని ఆటోలలో, తుఫాన్లలో ఇతర వాహనాలలో సీట్లకు పరిమితమే ప్రయాణికులను ఎక్కించాలని, ఎవరైనా పరిమితికి మించి ఎక్కువమంది నెక్కిచ్చి ప్రయాణం చేస్తే వారిపై చట్టారిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్ సీటు బెల్టు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని లేనిచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌వాసుదేవారావు గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

## ఆటో యూనియన్ గ్యార్మిలో పాల్గొన్న మాజీ మంత్రి

**కొత్తకోట జనవరి 2 ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం (ఆటో యూనియన్ కొత్త బస్ స్టాండ్) వారు గుంపుగట్టు దగ్గర కందూరు ధావత్ నిర్వహించారు. ఈ ధావత్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి వారితో పాటు కలసి భోజనం చేశారు. గ్యార్మి ధావత్ నిర్వహించిన ఆటో యూనియన్ నాయకులకు రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.అనివార్యకారణాల వల్ల తాను రాలేకపోయానని గుంపు గట్టయ్యఆశీషులు మనందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు తాత రాములు, జంగిడీ వెంకటేష్, మాజీ అధ్యక్షులు యాదయ్య,రాజు, బి.ఆర్.ఎస్ నాయకులు గట్టుయాదవ్, పి.రమేష్ గౌడ్ ,వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్,ఉంగ్లమ్ తిరుమల్,గంధంపరంజ్యోతి,చిట్యాలరాము, వంశీ, తోట శ్రీను, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

**కొత్తకోట జనవరి 2 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణం లో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో జాతీయ రహదారికి అనుకుని అయ్యప్ప జంక్షన్ లో నిర్మిస్తున్న శ్రీ భూతనాథ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి కొత్తకోట పట్టణం లో ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు అయిన శ్రీ పి.జె బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న సన్ రైజర్స్ వాకర్స్ క్లబ్ సభ్యులు శ్రీ భూతనాథ అయ్యప్ప ఆలయ నిర్మాణానికి రూ 25,116/- విరాళాన్ని అయ్యప్ప సేవాసమితి వ్యవస్థపకులు గోపాలకృష్ణ గురుస్వామి, అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు కు అందజేశారు. పి.జె బాబుతో పాటు సన్ రైజర్స్ వాకింగ్ సభ్యులు న్యాయవాది రాములు యాదవ్, వినోద్ సాగర్, పట్టణ ప్రముఖులు పాపయ్య చంద్రశేఖర్ రెడ్డి,గుంట్రాతి వామన్‌గౌడ్‌ను శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి సభ్యులు విశ్వానాథం గంగాధర్, పొగాకుఅనీల్ కుమార్, సత్యం సాగర్, భీమ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో తనిఖీ

**ఆత్మకూరు జనవరి2 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం సాయంత్రం జిల్లా విద్యాధికారి అంజయ్య ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఉపాధ్యాయ సిబ్బంది రికార్డులను తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి రాబోయే ఇంటర్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఇష్టంతో చదివితేనే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలుగుతారని ఆయన సూచించారు. ఇంటర్ వార్షిక పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బంది పలు సూచనలు సలహాలు ఇస్తూ ఎప్పటికప్పుడు పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆయనఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు.అంతేకాకుండా కళాశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసినటువంటి మరుగుదొడ్లను మూత్రశాలలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భాగ్యవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయ బృందం విశ్వేశ్వర్ రాఘవేంద్రరావు కురుమూర్తి అనిత తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి అన్నదాతల క్షీరాభిషేకం

**బిజినేపల్లి,జనవరి 2 ప్రభాతవార్త:** రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఆరేళ్లుగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పెట్టుబడి సాయాన్ని పెంచుతున్నట్లు ప్రకటన చేయడంతో మోదీ చిత్రపటానికి అన్నదాతలు క్షీరాభిషేకం చేశారు. బిజినేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మోదీ చిత్రపటానికి రైతులు బిజెపి నాయకులు క్షీరాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. బిజెపి నాయకులు మాట్లాడుతూదేశవ్యాప్తంగా రైతులు, పేదలకు ప్రధాని మోదీ నూతన సంవత్సర కానుకలు ప్రకటించారు అని చెప్పారు.రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు వారి ఖాతాల్లో నేరుగా పంట పెట్టుబడి సాయం రూ.10 వేలు జమ చేయనున్నట్లు ప్రకటన చేయటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుమ్మకొండ భూషయ్య,నారాయణ చారి, మల్లెకేడీ లక్ష్మి నారాయణ, జాకీర్ హుస్సేన్,తిరుపతయ్య, జి బాలస్వామి, కదారి క్రిష్ణ, రఘు బాబు, శ్రీకాంత్ శర్మ, శ్రీరాములు, ఓం ప్రకాష్,రమేష్,సురేందర్ రెడ్డి,రంజిత్, బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల వంట ఏజెన్సీలకు ఆప్రాన్ వితరణ

**ఇటిక్యాల, జనవరి 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చాగాపురం గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో వంట ఏజెన్సీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్ ప్రత్యేకంగా కుట్టించి తయారు చేసిన ఆప్రాన్ కోట్ లను మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు స్థానిక హెచ్ఎం వంట ఏజెన్సీ మహిళలకు పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు వండి పెట్టాలని కూరగాయలను ఆకుకూరలను బియ్యాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, జనవరి 2 ప్రభాతవార్త:** మున్సిపాలిటి పరిధిలో గత ప్రభుత్వంలో మంజూరు చేసిన 10 కోట్ల టియుఎఫ్ఐడిసి నిధులలో భాగంగా 13వవార్డులో చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు సైదులు గౌడ్, తాహేర్ అలీ, నాయకులు రామస్వామి, ప్రదీప్, మల్లేష్, వెంకటేష్, జాకీర్, మొహ్మద్, కాలని వాసులు, తదితరులు పాల్గొన్నారు.